# నిను గొల్చిన వాడోయమ్మా

*రాగం : వాచస్పతి తాళం : ఆది*

**పల్లవి :**

నిను గొల్చిన వాడోయమ్మా
నీవే ఔను నిజమమ్మా

**చరణం :**

ఎదలో వెన్నెల వికసించు
మోహము ఖేదము తొలగించు
అడుగులు మోపిన ప్రతిచోటా
అంబుధి కన్యక మొలపించు ...1

కరుణ మనసులో ఉవ్వెత్తు
కనుచూపుల నది పొంగెత్తు
శివుని చూచుటకు ఒక సిగ్గు
ఆతని వీడిన మది మ్రగ్గు ...2

తనువున క్రెరని కళవచ్చు
తరగని కాంతుల బలమెచ్చు
తలపై చంద్రుని కళ మొలచు
తమ్మల చంద్రార్కులై నిలచు ...3

శివతాండవమున రుచి హెచ్చు
ప్రమథగణంబుల మది మెచ్చు
అలవోక కులుకులు మొదలెట్టు
పరమేశునకే భ్రమపుట్టు ...4

వేరేకు పద్మాన విలసిల్లు
శిఖరాగ్ర బిందువు ప్రియమౌను
వేదాన్తమార్గాన విహరించును
శ్రీ సచ్చిదానందమున మించును ...5